## అరండల్ పేట సీఐ, ఇద్దరు ఎస్ఐలను, 9 మంది పోలీస్ సిబ్బందితో సహా మొత్తం 11 మందిని సస్పెండ్ చేస్తూ ఉత్తరాలు జారీ

( జనం రిపోర్టర్ ) : కిందిస్థాయి సిబ్బందిని మాత్రమే బలిపశువులను చేస్తున్న ఉన్నతాధికారులు...తప్పుచేసిన వారికి కోర్టులు సైతం దండన విధిస్తున్నా...పోలీసు శాఖలో మాత్రం క్రింది స్థాయి సిబ్బందికి మాత్రమే ఎందుకు ఈ పరీక్షా?పై అధికారులకు సైతం తెలియకుండా క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది ఈ ఘటనలకు పాల్పడుతున్నారా? మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కేసు వ్యవహారంలో 11 మంది పోలీస్ సిబ్బంది సస్పెండ్ చేస్తూ ఉత్తరాలు జారీచేసిన ఉన్నత అధికారులు.అరండల్ పేట సీఐ, ఇద్దరు ఎస్ఐలను, 9 మంది పోలీస్ సిబ్బందితో సహా మొత్తం 11 మందిని సస్పెండ్ చేస్తూ ఉత్తరాలు జారీచేసిన ఉన్నతాధికారులు.

## చలివేంద్రం ప్రారంభించిన నార్పల ఆర్ ఏ డబ్ల్యు, ఎన్టీఆర్ అభిమానులు



నార్పల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోని శుక్రవారం ఆర్ ఏ డబ్ల్యు, ఎన్టీఆర్ అభిమానులు తరపునుంచి చలివేంద్రం ఏర్పాటు చెయ్యడం జరిగింది ప్రతి నెల ఎలాగైతే సేవా కార్యక్రమాలు చేస్తునారో అలాగే ఈనెల కూడా నార్పల క్రాసింగ్ లో చలివేంద్రం ప్రాంభించారు. దాదాపుగా 1000 మందికి పైగా మజ్జిగ పంపిణీ చెయ్యడం జరిగింది ఇలాగే ముందు ముందు ఎన్టీఆర్ ఫాన్స్ సపోర్ట్ తో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని ఆర్ ఏ డబ్ల్యు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ చెప్పటం జరిగింది .ఈ కార్యక్రమంలో ఈషా, సాయి,హర్ష, రాజేష్ ,ఇస్మాయిల్,బాబసలాం,వినోద్ చౌదరి,రాఘవ, రాజు, శరత్, చందు,భాను, తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి రాష్ట్రంలో చేపల వేట నిషేధం



నిజాం పట్నం ( జనం రిపోర్టర్ ) : ఆంధ్ర ప్రదేశ్ లో ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు రాష్ట్రంలో చేపల వేట నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆదివారం మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూమత్స్య సంపద వృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరబోట్లు, మెకనైజ్డ్, మోటార్ బోట్లతో మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ జీవో నం. 129 విడుదల చేశారని అమే తెలియజేశారు మత్స్యకారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం వేటకు వెళ్ళరాదని వేటకు వెళితే చట్టపరమైన చర్యలు తక్కువ అని ఆమె తెలియజేశారు.

## శ్రీ కోదండ రామాలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం.





పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయం సీతారాముడు కళ్యాణం మహోత్సవం సందర్భంగా ఆదివారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోకల ప్రసాదరావు. పోకల శ్రీనివాసరావు. పోకల పెద్ద సుబ్బయ్య. పోకల చిన్న సుబ్బయ్య. పోకల పెద్ద చలమయ్య.పోకల పెద్ద వెంకట నరసయ్య. పోకల చిన్న వెంకట నరసయ్య. మరియు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ అన్న సంతర్పణ సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## యర్రవరం గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ముద్రగడ గిరి



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ప్రత్తిపాడునియెజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరి పలు కార్యక్రమాలకు హాజరు అయ్యారు.గ్రామానికి వచ్చిన గిరిబాబుకు స్థానిక సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు



పూలమాల వేసి స్వాగతం వలికారు. ముందుగా ప్రవనన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ముద్రగడగిరి స్థానిక వైసిపి నాయకులతో ప్రత్యేక పూజలుచేపట్టారు. కొత్త యర్రవరం గ్రామంలో దుర్గా దేవి ఆలయంలో తెలియజేశారు. దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామములో పలు శుభకార్యాలలో స్థానిక నేతలతోకలసి పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ బిశెట్టి అప్పలరాజు నివాసంలో కార్యకర్తలు అభిమానులతో సమావేశమయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే విధంగా కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుల్లంపూడి గంగాధర్. గొల్లపల్లి కాశి, బిశెట్టి ప్రసాద్. బుద్ధ నానాజీ. కేలంగి వీరబాబు, బర్రె బాబురావు,దాసరి బుజ్జి, సేనాపతి సుబ్రమణ్యం. వేదుళ్ల నానాజీ,బుద్ధ లోవబాబు, ఎర్రమిల్లి వీర్రాజు, మజ్జూరి రాజు, తోట నాగయ్య, తదితరులు పాల్గొన్నారు

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.







పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 18 వ వార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం డొక్కా సీతమ్మ జ్ఞాపకార్థం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా చలివేంద్రాన్ని ప్రారంభించి 1000 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి డొక్కా సీతమ్మ జనసేన చలివేంద్రాన్ని వీవర్స్ కాలనీ జనసైనికులు ఏర్పాటుచేసి ప్రతిరోజు కొన్ని వేల మంది పాదాచారులు ,రోడ్డు ప్రయాణికుల దాహాన్ని తీరుస్తున్నారని ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని జన సైనికులను అభినందించారు.స్థానికులు, పలువురు రోడ్డు ప్రయాణికులు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో జనసేన-తెలుగుదేశం- బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు శిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ మట్ల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్న క్రైస్తవ సోదరులు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం మండల పరిసర ప్రాంతాల స్థానిక సంఘాలు, క్రైస్తవ సోదర సోదరీమణులు ,యేసుప్రభు యొక్క జయ ఉత్సవాన్ని పురస్కరించుకుని మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. హోసన్నా జయము అంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జి. సి. ఇ. ఏ సంస్థకు చెందిన డైరెక్టర్ రెవ. జాయ్ కుమార్ మాట్లాడుతూ అంతకుముందు ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా ఏలేశ్వరంలో ఏప్రిల్ 19 అనగా శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యేసు క్రీస్తు సిలువ మరణ పునరుద్దాన నాటిక ఈస్టర్ కంటాట అనే కార్యక్రమము లింగవరం కాలనీ దగ్గర ఉన్న అపార్ట్మెంట్ గ్రౌండ్లో ఏర్పాటు చేయనున్నారు. 60 మందికి పైగా అంతర్జాతీయ కళాకారులచే భారీ సెట్టింగులు మరియు లైటింగ్స్ తో మన కళ్ళ ముందు ఇశ్రాయేలు దేశంలో అలనాడు యేసు క్రీస్తు కాలంలో జరిగిన దృశ్యాలను ఆవిష్కరిస్తూ అద్భుతమైన నాటికను ప్రదర్శించబోతున్నారు.ఈ కార్యక్రమం డినామినేషన్ ఫెలోషిప్ సంఘ భేదం ఏమీ లేకుండా ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లోని క్రైస్తవ సోదరులు క్రైస్తవ నాయకులు అందరి సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమానికి, ప్రజలందరికీ ఆహ్వానాన్ని తెలియజేశారు. అదేవిధంగా బిషప్ జోసఫ్ ఆంద్రుస్ మాట్లాడుతూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో అద్భుతమైన యేసుక్రీస్తు శిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఆచరించే ఈ పరిశుద్ధ వారంలో గుడ్ ఫ్రైడే మంచి శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా అందరూ భక్తిశ్రద్ధలతో పాటిస్తారని అలాగే ఏప్రిల్ 19 వ తారీకు అనగా శనివారం ఉదయం క్రైస్తవ ఐక్యత ర్యాలీ రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం అందరి సహకారంతో నిర్వహిస్తున్నామని, దాని రూట్ మ్యాప్ బాలాజీ చౌక్ నుండి ఆరోజు సాయంత్రం కంటాట అని నాటిక జరిగే ప్రదేశం లింగవరం అపార్ట్మెంట్స్ వరకు ఉంటుందని తెలియజేశారు. అలాగే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అద్భుతమైన నాటిక ఈస్టర్ కంటాట అనేది సాయంత్రం జరుగుతుందని దీనికి ఫెలోషిప్ ప్రెసిడెంట్ లైన రెవరెండ్ సత్యానందం, రెవరెండ్ కుంపట్ల పాల్ ప్రసాద్ స్థానికంగా ఉన్న క్రైస్తవ నాయకులు సహకారంతో సమైక్యంగా నిర్వహిస్తున్నామని అందర్నీ కూడా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జాయ్ కుమార్, బిషప్ జోసఫ్ ఆంద్రూస్, రెవరెండ్ సమూ చందు ఈస్టర్ కంటాట సభ్యులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ రజతోత్సవసభను విజయవంతం చేద్దాం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

### సన్నాహక సమావేశానికి భారీగా హాజరైన కార్యకర్తలు



ఆత్మకూరు /మక్తల్ /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో జరిగే టీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఆయన నివాసంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మక్తల్ నియోజకవర్గంలో నివేద మండలాల నుండి పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తను ఉద్దేశించి మాజీ



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చెప్పినట్లు పార్టీ నుండి వెళ్లిపోయిన ఏ ఒక్కరిని మళ్లీ పార్టీలోకి తీసుకోమని ఆయన స్పష్టం చేశారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి వరంగల్ కార్యకర్తలను భారీగా తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులతో కలిసిచలో వరంగల్" భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.. ఇట్టి సన్నాహక సమావేశంలో ముఖ్య నాయకులను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియెజికవర్గ పార్టీ అన్ని మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అజాతశత్రువు... అందరివాడు...

### మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి కార్యక్రమం...





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 13. అజాతశత్రువు... అందరివాడు.. మంథని ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ సమీపంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని, శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాళ్లు , సోషల్ మీడియా వారియర్లు, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.


## జనగామ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ త్రింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం.....

### ఘనంగా నిర్వహించిన

### శ్రీ త్రింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేక మహోత్సవం....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 13.ఆదివారం రామగుండం నియోజకవర్గంలోని జనగామ మండలంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ త్రింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం పురస్కరించుకుని, పర్వదినాన శ్రీ త్రింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ తన కుటుంబ సభ్యులతో సహా, మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తమ్ముడు శీను బాబు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.."రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరూ



ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు.అంతేగాక, నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దతామని అన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొని భక్తులకు వండించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరిలో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈరోజు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ మండల కోఆర్డినేటర్ ప్రోగ్రామ్ ఇన్చార్జి బంక సరళ, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు




మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కొంతమంది మార్చాలని చూస్తున్నారు, రాజ్యాంగం గురించి తెలిసిన కేంద్ర మంత్రులే రాజ్యాంగం పట్ల అపయాసంగా మాట్లాడడం చాలా బాధాకరం ఈరోజు బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజకీయాల్లో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని మండలాల్లో గాని గ్రామాల్లో గాని,రాణిస్తున్నారంటే ఆ రాజ్యాంగ ఫలితమేనని అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు దుష్టశక్తులు చూస్తున్నారని రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు పల్లె దయాకర్, గౌరీ రాజిరెడ్డి, జాడి రాజీవ్ గాంధీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్, కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టె శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి అరుణ రమేష్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జోరిక పూల, ఉపాధ్యక్షులు స్వాతి, పిఏఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ విస0 సురేందర్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ ఉపసర్పంచ్ బండ చంటి రెడ్డి, సందరాజు సంతోష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అన్వర్, వర్ధన్నపేట సోషల్ మీడియా ఇన్చార్జ్ పుట్టతిరుపతి, సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ బిగుల్ల సురేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్, గ్రామ ఉపాధ్యక్షులు నన్న బోయిన సుభాష్ యాదవ్, మాజీ ఎంపిటిసి రేణుకుంట్ల పరమేశ్వరి అశోక్, పోగుల రాజ దుర్గయ్య,గీకురుగట్టు స్వామి, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు రేణి కుంట్ల ప్రవీణ్, గ్రామ ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్ గౌడ్, గ్రామ కార్యదర్శి తోపేలా రమేష్, గ్రామ మహిళ అధ్యక్షురాలు ఏలిమీ మమత, కుమారస్వామి, కొత్తకొండ రవి, కొత్తకొండ వెంకటేష్,పంజాల పరమేశ్వర్, పోగుల రాజ్ కుమార్, మోటపోతుల రాజు, పంజాల సాంబరాజు, వల్లాల అశోక్, గొర్రె సతీష్, ఆర్ అనిల్, ఆర్ కమలాకర్, ఆర్ సాంబయ్య, ఆర్ జెండర్, పిట్టల రామస్వామి, ఆర్ ఆనంద్,డి రవి, గ్రామ మహిళలు కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆకెనపల్లి గ్రామం లో కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అయోధ్య సింగ్ ఠాకూర్.....






రామగుండం ( జనం రిపోర్టర్ ) : అంతర్గాం మండలం ఆదివారం రైతులు పండించిన వడ్ల కొనుగోలు కేంద్రాని ఆకెనపల్లి గ్రామ లలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వడ్ల కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన అయోధ్య సింగ్ ఠాకూర్ వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు 2 రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో అయిందని, రైతు భరోసా బోనస్, తెలంగాణ ప్రభుత్వం వేసింది అని రైతులకు వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని, బిఆర్ఎస్ ప్రభుత్వం లో క్వింటల్ వడ్లకు 10, 15 కిలోలు కటింగ్ చేశారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షాన, పేదల పక్షాన నిలబడి పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్,కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్,మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్,ఐలవేణి అనసూర్య,పూదరి స్వామి,ఆకుల రాజేశం, ఐలవేణి భీమయ్య,ఐలవేణి రవి,కుమ్మరికుంట మల్లేష్,సామల కుమార్,రాయిల్ల లక్ష్మణ్, మాదారవేణి మొండయ్య, ఆకుల రాము, జిట్టావేణి లక్ష్మణ్, గుడికందుల చందు, ఐలవేణి అశోక్, రాయిల్ల సాగర, రాయిల్ల శ్రీనివాస్, జిట్టావేణి కుమార్, జిట్టావేణి వేణు,ఆకుల సాయి, ఆకుల రఘు, గుడికందుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విజయ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రేపల్లె నారాయణ కాలేజ్ యాజమాన్యం పిలుపు మేరకు నిన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాలు లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను అభినందించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైఎస్ఆర్సిపి రేపల్లె టౌన్ కన్వీనర్ కర్రేటి శేషగిరిరావు గారు, స్టేట్ మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమటా బాలాజీ గారు, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ గారు, ఈ కార్యక్రమంలో శేషగిరి గారు మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అదృష్టవంతులని కాలేజీ యాజమాన్యం కృషితో విద్యార్థిని విద్యార్థులు కృషితో మంచి ఉత్తీర్ణత సాధించాలని అభినందించారు... తరువాత విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను మరియు విద్యార్థినీ విద్యార్థులను శాలువాతో సత్కరించారు...

## దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని సత్యాగ్రహ దీక్ష



శంకరపట్నం ( జనం రిపోర్టర్ ) : పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బిసి ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంలో సత్యాగ్రహ దీక్షను బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ చేపట్టారు. ఈ దీక్షకు శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కులగనన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీలో ఆమోదించిన బిసి బిల్లును పార్లమెంట్లో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిక్యాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలకామారి శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జినుకాల లక్ష్మణరావు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్వల్లి సామాజిక విప్లవకారుడు సనత్ జై సూర్య, సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి, తెలంగాణ రాష్ట్ర ముస్లిం జేఏసీ మానకొండూరు నియోజకవర్గం కన్వీనర్ ఎండి రహీముద్దీన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్ తదితరులు సంగీభావం తెలిపారు.

# ఏలేశ్వరం జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు అపూర్వక కలయిక



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం,స్థానిక: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004- 2006" సం" లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ముఖ్య అతిథులుగా ఎకనామిక్స్ ఆధ్యాపకులు: (సి.హెచ్.) సత్య గాంధీ. ( సివిక్స్ )ఆధ్యాపకులు: పలివెల శివాజీ. ( కామర్స్) అధ్యాపకులు: వాగు మాధవ్. విచ్చేసి పూర్వ విద్యార్థులను ఉద్దేశించి వారిని ఎంతగానో పొగిడారు 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుని వివిధ రంగాల్లో స్థిరపడి వారి వారి వ్యక్తిగత కుటుంబ విషయాలు పాలుపంచుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సి.హెచ్. నాని, సత్య రామ్, వీరబాబు, దుర్గా, ప్రసాద్, పైన అయ్యప్ప, సీతారాం, జ్యోతి, సు శ్రుత, హైమ, కృష్ణవేణి, సుజాత, కాత్యాయని, పావని, రాజ్యలక్ష్మి, చంద్రమౌళి, తొట్టిపూడి రమేష్, శ్యామ్, వరప్రసాద్, సి.హెచ్. రాజేంద్ర, బంగార్రాజు, శ్రీదేవి, వంకాయల సతీష్, అశోక్, వెంకటేష్, వీరబాబు, తదితరులు పాల్గొని అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆనందంతో సంతోషంగా గడిపారు.

# ఎన్టీపీసీ, సిఎస్ఆర్ నుండి నిధులు

## మంజూరు అయిన, మరమ్మతులకు నోచుకోని ఆర్వో ప్లాంట్....




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ పీకే రామయ్యా కాలనిలో గతంలో ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ వారు ప్రజలకు మంచినీళ్లు అందించాలని ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆర్వో ప్లాంట్ మెంటనెన్స్ లేక నీళ్ల మోటార్లు శిథిలావస్థకు చేరుకొవడంతో, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ కొద్దీ రోజుల క్రితం ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ అధికారులకు లేటర్ ద్వారా తెల్పగా, అధికారులు స్పందించి ఆర్వో ప్లాంట్ ను సందర్శించి ప్లాంట్ ను మరమ్మతులు చేపట్టి, ప్లాంట్ ను అందుబాటులోకి తెచ్చి రెండోవ డివిజన్ ప్రజలకు త్రాగునీరు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. నెలలు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేకపోవడంతో ఈ విషయంపై ఎన్టీపీసీ అధికారులను వివరణ కోరగా, రామగుండం కార్పొరేషన్ లో వారం రోజుల క్రితం 7 లక్షల రూపాయలను జమ చేసినట్లు ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ అధికారుల ద్వారా తెలిసింది. ఆర్వో ప్లాంట్ మరమ్మతుల కోసం ఎన్టీపీసీ వారు డబ్బులు చెల్లించిన, ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని, రెండోవ డివిజన్ ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా పెద్దపల్లి జిల్లా ఆడిషినల్ కలెక్టర్ చొరవ తీసుకొని పీకే రామయ్యా కాలనిలో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్ ను మరమ్మతులు జరపాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సారు స్పీకర్ ఈ జిల్లాకుచెందిన వారే..!!

**స్పీకర్ .. ఇటు చూడండి ఇంత అద్వనమా..!!అధ్వానంగా శంకర్ పల్లి-మోమిన్ పేట్ రోడ్డుప్రాణాలు పోతున్నా పట్టించుకునే నాధుడు లేడు..!!ప్రజలు మీపై ఆశలు పెట్టుకున్నారు..!! రోడ్డు పైన వెళ్లాలంటే నరకయాత్రనా ఎన్నో ప్రాణాలు గలిలోకలిసిపోతున్నాయి..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ నుండి వికారాబాద్ పంచలింగాల్, బంటారం ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి.లంగర్ హౌస్,శంకర్ పల్లి మీదుగా మోమిన్ పేట్ వైపు వెళు తుంది. శంకర్ పల్లి నుండి మోమిన్ పేట్ వరకు 30 కిలోమీటర్ల పొడవు వెళుతుంది. శంకర్ పల్లి నుండి వికారాబాద్ వెళ్ళడానికి కూడా ఇదే ప్రధాన రహదారి. సగం వరకు హెచ్ఎండిఏ పరిధిలో ఉంటుంది. అయినా దీని పరిస్థితి అధ్వానం. శంకర్ పల్లి నుండి లక్ష్మారెడ్డిగూడ గేటు సమీపం వరకు ఇటీవలే రోడ్డు నిర్మాణం జరిగింది. అక్కడినుండి



మోమిన్ పేట్ వరకు సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం నరకాన్ని చూపిస్తుంది. ఈ రహదారిపై పాలకులు ఎప్పటికప్పుడు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. రోడ్డు వెడల్పు అవుతుందని, అందుకు ప్రభుత్వం నుండి అనుమతులు కూడా వచ్చాయని, సంవత్సరాల పాటు ఊరిస్తున్నారు. చీమలదరి, దేవరంపల్లి, మోమిన్ పేట్ చిలుక వాగు పై బ్రిడ్జిలు నిర్మించి వదిలేశారు. ఈ రోడ్డు నిర్మించి చాలాకాలం అవుతున్నందున, గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై కొత్తగా వచ్చేవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. మోమిన్ పేట్ నంది వాగు పై నిర్మించిన పురాతన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలం వస్తే ఆ వంతెనపై నుండి నీళ్లు ప్రమాదకరంగా పారుతాయి. దీంతో పోలీసులు ఇరువైపులా కాపలాగా ఉండి రాకపోకలను నిలిపివేస్తారు. కావున దానిని పునర్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాలకుల నిర్లక్ష్యానికి గడచిన ఐదు, ఆరు సంవత్సరాలలో ప్రమాదాలలో పలువురు మరణించారు. అయినా పాలకులు ఏమాత్రం స్పందించకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.

### ఇప్పటికైనా నిర్మాణం జరుగుతుందనుకున్నాం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికారాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర శాసనసభాపతిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో ఈ రోడ్డు సమస్యకు పరిష్కారం దొరుకుతుందని స్థానిక ప్రజల ఆశించారు. ఏడాదిన్నర గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండడంతో ప్రజల్లో తిరిగి నిరాశ అలుముకుంది. హైదరాబాద్ నుండి వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్ పేట్, మర్పల్లి మండలాలకు వెళ్లాలంటే స్పీకర్ ఇదే దారిలో రావాల్సి ఉంటుంది. స్వయానా అతనే ప్రయాణం చేస్తున్నప్పటికీ, ఈ రహదారి గురించి పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. శాసన సభాపతిగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడిగా తన నియోజకవర్గంలోని సమస్యను పరిష్కరించడం అతనికి ఓ లెక్క కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అతను దృష్టి పెడితే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ఇప్పటికైనా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ రోడ్డు నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### కుంటుబడుతున్న అభివృద్ధి

వికారాబాద్ నియోజకవర్గానికి రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతోనే అభివృద్ధి కుంటుపడుతుందని ఎప్పటినుండో ప్రజల్లో ఓ నానుడి ఉంది. శంకర్ పల్లి నుండి వెళ్లే ఈ రోడ్డు కూడా అధ్వానంగా ఉండడంతో నవాబ్ పేట్, మోమిన్ పేట్, మర్పల్లి మండలాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని చెప్పాలి. సాధారణ పద్ధతుల్లో కొంతమేర మెరుగుగా ఉన్నప్పటికీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర పెట్టుబడిదారులు రోడ్డు సరిగ్గా లేకపోవడం వలనే ఈ ప్రాంతానికి రావడం లేదు. వికారాబాద్ జిల్లా కేంద్రం అయినప్పటికీ, హైదరాబాదు నుండి ఆ నియోజకవర్గానికి రావడానికి రోడ్డు మార్గం ఇప్పటికీ అంతంత మాత్రమే ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రసాద్ కుమార్ వీటిపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్లుపైకి పశువులను వదిలితే చట్టపరమైన చర్యలు తప్పవు.

## సిఐ ఎన్ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 13 జనం రిపోర్టర్:తరచూ ఎన్ హెచ్ 16 ఇ హైవే రోడ్డుపై పశువుల సంచారం వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు దీని దృష్ట్యా అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని హైవే రోడ్లు పైకి పశువులను వదిలితే పశువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ ఎన్ సన్యాసినాయుడు ఆదివారం పేర్కొన్నారు ఇటీవల కాలంలో హైవే రోడ్డు మీద పశువుల సంచారం అధికంగా ఉండటంవల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని,అలాగే భారీ వాహనాలు క్రిందపడి పశువులు మరణించడం జరుగుతుందని,రోడ్లపైకి పశువులను వదిలితే పశు యాజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని,రోడ్లపై తిరిగే పశువులను పశు యాజమానులకు ఎటువంటి సమాచారం లేకుండా గోశాలలకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు

## పురాతన ఆలయంలోని విగ్రహాలను శాస్త్రోక్తంగా తొలగింపు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 13 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో అల్లూరి సెంటర్ ఏరియాలో ఎన్ హెచ్ 16ఇ హైవే నిర్మాణ రోడ్డు విస్తరణ పనుల్లో స్థానిక బస్ షెల్టర్ తొలగించారు ప్రక్కన ఉన్న ఆంజనేయ స్వామి గుడి రోడ్డు నిర్మాణ పనుల్లో సగం కోల్పోవడంతో నూతన ఆలయం నిర్మాణంలో భాగంగా ఆదివారం గుడిలోని విగ్రహాలను పురోహితులు చే శాస్త్రోక్తంగా తొలగించేందుకు హొమాలు పూజలు నిర్వహించి విగ్రహాలు తొలగించారు శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని తొలగించి ఆ ప్రాంగణంలో సోమవారం నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు సిఐ ఎన్ సన్యాసినాయుడు తెదేపా మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు తదితరులు తెలిపారు ఈ కార్యక్రమంలో ముప్పన కేశవ్,బివిఎస్ఎన్ గుప్తా స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# ఈక శ్రీనుబాబుకు ఘనసన్మానం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 13 జనం రిపోర్టర్:ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎపిబిజెఎ,విలేకరుల సమావేశం కోటవురట్ల గ్రామంలో సంఘం రాష్ట్ర నాయకులు ఈశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది ఈ సమావేశానికి అల్లూరి జిల్లా ఎపిబిజెఎ (ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షులు ఈకా శ్రీనుబాబు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు,మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ జడ్పిటిసి,వైస్ ఎంపీపీ, టిడిపి,వైసీపీ మండల నాయకులు చేతుల మీదుగా ఆయన్ని దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సమావేశంలో శ్రీను బాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి సంఘం నాయకులు కృషి చేయాలని కోరారు.

# స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు కి ఘన నివాళులు....

## -ఎమ్మెల్యే ఏం.ఎస్.రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 13. గోదావరిఖని బస్టాండ్ ఎదుట అజాతశత్రువు, అందరివాడు, మంథని ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా, ఆయన స్మృతిని స్మరించుకుంటూ, ఎమ్మెల్యే ఏం.ఎస్. రాజ్ ఠాకూర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర




రాజకీయాలలో అపూర్వ ముద్ర వేసిన మహనీయుడు, ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన సుపరిచిత నాయకుడు, ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. మంథని, గోదావరిఖని ప్రజల హృదయాలలో ఆయన అమరుడై ఉన్నారు. ఇటువంటి మహనీయుని స్మరణ మనకు గొప్ప గౌరవం. అని పేర్కొన్నారు.వర్ధంతి కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, మాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 17ఏళ్లకు కలుసుకున్న మిత్రబృందం గురువులను సన్మానించిన విద్యార్థులు



రామడుగు, ( జనం రిపోర్టర్ ) : చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం ఒకటి కాదు రెండు కాదు..ఏకంగా 17 ఏళ్లకు వారు ఒకే వేదికపై కలిశారు..రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని చైతన్య పాఠశాల2007-08 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు కొత్తపల్లి మండలం రేకుర్తి లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కాసారం ఆనంద్ కుమార్ కరస్పాండెంట్ సంకిటి తిరుపతిరెడ్డి జలపతి హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందంశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈస్టర్ పండుగకు ముందు వచ్చే పవిత్రమైన రోజులకు మొదటి ఆదివారం మట్టల ఆదివారం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పాలం సండే అంటే ఈస్టర్ పండుగకు వారం ముందు వచ్చే ఆదివారం అది పవిత్ర వారంలోని మొదటి రోజున సూచిస్తుందని ఏ ఎల్ సీ పాస్టర్ రెవరెండ్ పుట్ట పుట్టా అబ్రహం అన్నారు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు జెరూసలేం లో నగరంలోకి ప్రవేశించినప్పుడు జన సమూహం ఆయనను ఈతమట్టలతో జన సమూహం స్వాగతం పలికిన సంఘటనను గుర్తు చేస్తుందన్నారు నేడు అనేక క్రైస్తవ చర్చిలలో ఈత కొమ్మలను ఆశీర్వదించడం పంపిణీ చేయడం ఏసుక్రీస్తు యొక్క అభిరుచిని పరిశీలించడం ద్వారా మట్టల అధికారాన్ని జరుపుకుంటారన్నారు పాతనిబంధన ప్రవచనం ప్రకారంరక్షకుని రాకను ఈ రోజు చూచిస్తుందన్నారుఏసుక్రీస్తు జెరూసలేం లోనికి రాజుగా ప్రవేశించినప్పుడు జన సమూహం ఆయనకు ఈతమట్టలతో మరియు వస్త్రాలను రోడ్డుపై పరిచి ఉంచి స్వాగతం తెలిపిన సంఘటను గుర్తు చేస్తుందన్నారు జన సమూహం దావీదు కుమారుడా జయము జయము అని స్తోత్ర ములు చేస్తూ స్వాగతించారు అని తెలియజేశారుపామ్ సండే అంటే పవిత్ర వారంలోని మొదటి రోజు మరియు ఏసుక్రీస్తు జోరుషలేములోకి ప్రవేశించిన ఈ రోజును గుర్తు చేస్తుందన్నారు పవిత్ర గ్రంథ లో ఈ సంఘటనను వివరించడం జరిగిందని ఆయన తెలియజేశారు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని ఉదయమే సంగతులు ఈతమటలకు పూలను అలంకరించి దావీదు కుమారుడా జయము జయమంటూ పురవీధులలో వాక్యం చెబుతూ పాటలు పాడుతూ తిరిగారు అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎల్ సి డెలికేట్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ సంఘ పెద్దలు నిఖిల్ దేవ్ శామ్యూల్ రాజ్ పి రమేష్ జి ఆనంద్ బాబు కే డానియల్ పీసీసీ మెంబర్లు ఎం పరిమళగీత సిహెచ్ డానియల్ రాజు ఆర్ సువర్ణ కుమారి కే రాజు భూషణం సంగతులు పాల్గొన్నారు

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవేర్నెస్ ప్రోగ్రాం జడ్డంగి ఎస్ఐ చినబాబు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 13 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి చైతన్య నగర్ లో ఆదివారం జడ్డంగి ఎస్ఐ చినబాబు అధ్యక్షతన యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ చినబాబు మాట్లాడుతూ యువత అన్లైన్ గేమ్స్ జోలికి వెళ్లకుండా క్రీడలపై ఆశక్తి చూపాలని,గంజాయి అమ్మకం రవాణా చట్టరీత్యా నేరమని,బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని,క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా వారికి తెలియజేశారు శక్తి యాప్ పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో చైతన్య నగర్ వాసులు,జడ్డంగి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభించిన నార్పల రా ఎన్టీఆర్ అభిమానులు





నార్పల / జనం న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం రా ఎన్టీఆర్ అభిమానులు తరపునుంచి చలివేంద్రం ఏర్పాటు చేసారు. మండుటెండలను దృష్టిలో పెట్టుకొని ప్రజల యొక్క దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని నార్పల క్రాసింగ్లో జూనియర్ ఎన్టీఆర్ రా అభిమానులు ప్రారంభించారు. ప్రతి నెల ఎలాగైతే సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఆదివారం దాదాపుగా 1000 మందికి పైగా మజ్జిగ పంపిణీ చేసామని తెలిపారు. ఇలాగే ముందు ముందు ఎన్టీఆర్ ఫాన్స్ సపోర్ట్ తో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూంటామని రా ఎన్టీఆర్ అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈషా, సాయి, హర్ష, రాజేష్, ఇస్మాయిల్, బాబసలాం, వినోద్ చౌదరి, రాఘవ, రాజు, శరత్, చందు, భాను తదితరులు పాల్గొన్నారు.

# ముంబై టూ దుబాయ్ ట్రైన్.. రెండు గంటలే ప్రయాణం...



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్ మర్చి 13: (జనం రిపోర్టర్) :భారతదేశం - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) మధ్య సరికొత్త రవాణా విప్లవం రాబోతోంది! ముంబై నగరాన్ని దుబాయ్ నగరంతో అనుసంధానిస్తూ, అరేబియా సముద్రం అడుగున 2,000 కిలోమీటర్ల పొడవైన హై-స్పీడ్ నీటి అడుగున రైలు మార్గాన్ని నిర్మించే ఒక సంచలనాత్మక ప్రాజెక్ట్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది.యుఎఇకి చెందిన నేషనల్ అడ్వైజర్ బ్యూరో మిటెడ్ ( ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్కు సారథ్యం వహిస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం రెండు గంటలకు తగ్గిపోతుంది!గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వేగంతో.ఈ ప్రతిపాదిత నీటి అడుగున రైలు, హైపర్లూప్ వ్యవస్థను పోలిన అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటుంది. గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఈ రైలు, ఇండియా - యుఎఇ మధ్య కనెక్టివిటీని గణనీయంగా పెంచుతుంది. సాంప్రదాయ విమాన ప్రయాణానికి ఇది ఒక వేగవంతమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది.ఇంజనీర్లకు అనేక సవాళ్లు..ప్రయాణీకుల రవాణాతో పాటు, ఈ ప్రాజెక్ట్ ముడి చమురు, నీటి వంటి వస్తువుల రవాణాను కూడా సులభతరం చేస్తుంది. తద్వారా ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయి. ఆర్థిక , లాజిస్టికల్ అవసరాలను తీర్చగల సామర్థ్యం ఈ ప్రాజెక్ట్ సొంతం.ఇది ద్వంద్వ ప్రయోజనాలతో కూడిన సమర్థవంతమైన నమూనాగా రూపొందించబడింది. ఇంజనీర్లకు అనేక సవాళ్లు.. అయితే, 2,000 కిలోమీటర్ల పొడవైన సముద్ర గర్భంలో సొరంగం నిర్మించడం అనేది ఇంజనీర్లకు అనేక సవాళ్లను విసురుతుంది. ఈ ప్రాజెక్టుకు అపారమైన నిధులు అవసరం అవుతాయి. ఈ ప్రాజెక్ట్ కేవలం రెండు నగరాలను కలపడమే కాదు, రెండు దేశాల భవిష్యత్తును, ప్రపంచ రవాణా ముఖచిత్రాన్ని కూడా మార్చే శక్తిని కలిగి ఉంది. ఇది కల నిజమయ్యే రోజు కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది!యుఎఇకి చెందిన నేషనల్ అడ్వైజర్ బ్యూరో లిమిటెడ్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్కు సారథ్యం వహిస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం రెండు గంటలకు తగ్గిపోతుంది!గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వేగంతో.ఈ ప్రతిపాదిత నీటి అడుగున రైలు, హైపర్లూప్ వ్యవస్థను పోలిన అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటుంది. గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఈ రైలు, ఇండియా - యుఎఇ మధ్య కనెక్టివిటీని గణనీయంగా పెంచుతుంది. సాంప్రదాయ విమాన ప్రయాణానికి ఇది ఒక వేగవంతమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది.ఇంజనీర్లకు అనేక సవాళ్లు..ప్రయాణీకుల రవాణాతో పాటు, ఈ ప్రాజెక్ట్ ముడి చమురు, నీటి వంటి వస్తువుల రవాణాను కూడా సులభతరం చేస్తుంది. తద్వారా ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయి. ఆర్థిక , లాజిస్టికల్ అవసరాలను తీర్చగల సామర్థ్యం ఈ ప్రాజెక్ట్ సొంతం. ఇది ద్వంద్వ ప్రయోజనాలతో కూడిన సమర్థవంతమైన నమూనాగా రూపొందించబడింది. ఇంజనీర్లకు అనేక సవాళ్లు.. అయితే, 2,000 కిలోమీటర్ల పొడవైన సముద్ర గర్భంలో సొరంగం నిర్మించడం అనేది ఇంజనీర్లకు అనేక సవాళ్లను విసురుతుంది. ఈ ప్రాజెక్టుకు అపారమైన నిధులు అవసరం అవుతాయి. ఈ ప్రాజెక్ట్ కేవలం రెండు నగరాలను కలపడమే కాదు, రెండు దేశాల భవిష్యత్తును, ప్రపంచ రవాణా ముఖచిత్రాన్ని కూడా మార్చే శక్తిని కలిగి ఉంది. ఇది కల నిజమయ్యే రోజు కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది...

# పేదింట్లో మెరిసిన సరస్వతి పుత్రిక



అనంతపురం/జనం న్యూస్: శనివారం రోజు వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో పేదింటిలో జన్మించిన భువనేశ్వరి రాణించింది. తమ తండ్రి డ్రైవర్ గా కష్టపడుతున్న కష్టాన్ని గుర్తించిన బి . భువనేశ్వరి ఆ ఇంట సరస్వతీ పుత్రికగా నిలిచింది. ఈమె అనంతపురం శ్రీ చైతన్య కళాశాలలో చదువుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలో బైపీసీలో 440 మార్కులకు 427 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన భువనేశ్వరిని కళాశాల యాజమాన్యం అభినందించింది.

# కీర్తిశేషులు శ్రీమతి మీసాల మణి గారి 5వ వర్ధంతిని పురస్కరించుకుని నిరుపేదలకు ఉచిత భోజన సేవా కార్యక్రమం



ఏప్రిల్ 13 పొదిలి(జనం రిపోర్టర్) :తూర్పు గోదావరి జిల్లా రావులపాలెం గోపాలపురం వాస్తవ్యులు అయిన కీర్తిశేషులు స్వర్గీయ శ్రీమతి మీసాల మణి గారి 5వ వర్ధంతిని పురస్కరించుకుని, వారి కుటుంబసభ్యులు ఒక గొప్ప సంకల్పంతో ముందుకొచ్చారు. ఈ సందర్భంగా నలుగురు నిరుపేదలకు ఉచిత భోజనం అందించాలన్న ధ్యేయంతో, హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సహకారంతో ఈ రోజు భోజనాన్ని పంపిణీ చేశారు. పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. హెూప్స్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ల సంయుక్త సహకారంతో సజావుగా ఈ సేవా కార్యక్రమం కొనసాగింది. అవసరమైన వారందరికీ సమృద్ధిగా, ఆత్మీయతతో భోజనం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మీసాల మణి గారి మానవీయ విలువలను, సేవా దృక్పథాన్ని స్మరించుకున్నారు. వారి స్మృతిని గౌరవించడమే కాకుండా, సమాజానికి కొంత సేవ చేయాలన్న సంకల్పం ఈ కార్యక్రమానికి ప్రాణం వేసింది. ఈ దినాన్ని సేవా దినంగా మార్చిన వారి కుటుంబానికి, మరియు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెండు ఫౌండేషన్లకు ప్రత్యేక ధన్యవాదాలు.

# వేలేరుపాడులో గాలి, వానల భీభత్సం రుద్రమకోటలో గాలి దెబ్బకి కూలిన ఇల్లు




వేలేరుపాడు : ఏప్రిల్ 14వేలేరుపాడు:జనం రిపోర్టర్:వేలేరుపాడులో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతాంగానికి భారీ నష్టాన్ని మిగిల్చింది. రైతులు కల్లాల్లో ఆరబెట్టుకున్న మిర్చి పంట, కందులు, పొగాకు వంటివన్నీ వర్షానికి ముద్దై రైతులకు నష్టాన్ని చేకూర్చాయియా, ఇప్పటికే దిగుబడులు తగ్గి సాగు ఖర్చులు పెరిగి నష్టాల ఊబిలో ఉన్న రైతులకు ఈ అకాల వర్షం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది. రహదారులు వెంట చెట్లు పడి ప్రయాణికులకు కొంత సేపు ఆటంకం కలిగించాయి,ఇదిలా ఉంటే రుద్రంకోట గ్రామములో చిట్టూరి.గోపాలకృష్ణ అనే రైతు గృహం గృహావరణలో గల వేప చెట్టు పడి గృహం కూలిపోయింది. దీనితో గృహోపకరణ సామాగ్రి మొత్తం నేలమట్టమయింది సర్వం కోల్పోయిన ఆ కుటుంబ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పెద్ద మొత్తంలో నష్టపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇదిలా ఉంటే విద్యుత్ సమస్య పెద్ద తల పోటులా మారింది మండల ప్రజలకు, చిన్న గాలి దుమ్ము వచ్చిన విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటం తో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు

# కరుణ్ నాయర్ వీరబాదుడు.. 22 బంతుల్లో హాఫ్ సెంచరీ



మూడేళ్ల తర్వాత ఐపీఎల్ ఆడుతున్న కరుణ్ నాయర్(50) అర్ధ శతకం సాధించాడు. బుమ్రా బౌలింగ్‌లో 6, 4, 6 బాదిన కరుణ్.. ఆఖరి బంతికి డబుల్స్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కరుణ్ నాయర్ వీరబాదుడు.. 22 బంతుల్లో హాఫ్ సెంచరీ 2025 : మూడేళ్ల తర్వాత ఐపీఎల్ ఆడుతున్న కరుణ్ నాయర్(50) అర్ధ శతకం సాధించాడు. తొలి మ్యాచ్‌లోనూ వీరబాదుడుతో 22 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడీ హిట్టర్. బుమ్రా బౌలింగ్‌లో 6, 4, 6 బాదిన కరుణ్.. ఆఖరి బంతికి డబుల్స్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో, ఢిల్లీ పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 72 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ పొరెల్ 16 పరుగులతో క్రీజులో ఉన్నాడు. ఢిల్లీ విజయానికి ఇంకా 84 బంతుల్లో 134 రన్స్ కావాలి. భారీ ఛేదనలో తొలి బంతికే వికెట్ పడినా ఢిల్లీ ఇన్నింగ్స్ దూకుడుగా సాగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ కరుణ్ నాయర్(50 నాటౌట్) బౌండరీలతో అలరిస్తున్నాడు. అరంగేట్రం మ్యాచ్‌లోనే ఈ హిట్టర్ అలవోకగా బంతిని బౌండరీకి తరలిస్తూ ముంబై ఇండియన్స్‌ను ఒత్తిడిలోకి నెడుతున్నాడు. చాహర్ వేసిన ఓవర్లో బౌండరీతో జట్టు స్కోర్ 50 దాటించాడు. అభిషేక్ పొరెల్(16)తో కలిసి రెండో వికెట్‌కు 72రన్స్ జోడించాడు.

# అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన నీచ చరిత్ర కాంగ్రెస్ దే

అంబేద్కర్ చరిత్రను తగ్గించేందుకు అనేక కుట్రలు చేసింది

కుట్రలు చేసి అంబేద్కర్ ను రెండుసార్లు ఓడించింది

భారతరత్న ఇవ్వకుండా అవమానించిన చరిత్ర డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే

అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ

కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ లో బీజేపీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి

అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బండి సంజయ్



, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్ మర్చి 13: (జనం రిపోర్టర్) :అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన భారత అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన చమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు. అంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్వయంగా బైక్ నడుపుతూ అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, గీతాభవన్, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ మీదుగా కోర్టు చౌరస్తాకు చేరుకున్నారు. అనంతరం అక్కడ బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్... జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే. మనలోని అజానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్. అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి. అణగారినవర్గాల ఆత్మగౌరవ పతాకం అంబేద్కర్. అతిపేద దళిత కుటుంబంలో పుట్టి తిండి కోసం అనేక తిప్పలు పడ్డ వ్యక్తి. ఎంత ఆకలి వేసినా ఒక్క పూటే భోజనం తింటూ చదువుకున్న మహనీయుడు. స్కూల్లో చదవనీయకుండా వెలివేసినా చదువును ఆపలేదు.. ఉన్నత చదువు కోసం 10 ఏళ్ల జీవితాన్నే బరోడా మహారాజు దగ్గర ఫణంగా పెట్టిన గొప్ప నాయకుడు. శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్. దేశ విభజనను, జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని వ్యతిరేకించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే... భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసింది. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్ముకు రాష్ట్రపతి పదవితో గౌరవించింది. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించింది. (జాతీయ బీసీ కమిషన్) కు రాజ్యాంగ బద్ధత కల్పించింది. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోంది. బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చింది. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33% రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం... ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే. కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించింది. 1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దే. అంతేగాకుండా అంబేద్కర్‌ను చరిత్రను తగ్గించే కుట్ర చేసింది. భారతరత్న ఇవ్వకుండా అవమానించింది. అంబేద్కర్‌ను ఓడించినోళ్లకు పద్మభూషణ్ ఇచ్చింది. ఆఖరికి అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలిస్తే...విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా అంబేద్కర్ భార్యకు రశీదు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దే.

# తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు అందజేత




విశిష్ట అతిథిగా పాల్గొని అవార్డులు అందజేసిన సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ ....

జయభేరి దినపత్రికలో ధారావాహికంగా వస్తున్న ఆర్టికల్స్ ని దృష్టిలో పెట్టుకొని 2024 25 సంవత్సరానికి గాను ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్టు అవార్డును కడారి శ్రీనివాస్ కు అందించారు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ. మరియు మేడవరపు రంగనాయకులు...

తెలంగాణ విడిపోయిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రెండు రాష్ట్రాల జర్నలిస్టులను కలిపాం

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు

విజయవాడ, మర్చి 13 :(జనం రిపోర్టర్) :విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 2024 2025 సంవత్సరాలకు గాను రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారం 100 మందికి అందజేశారు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం... ప్రతి ఒక్కరిని సత్కరించి అవార్డు ఇచ్చి ఐదువేల రూపాయల చెక్కును కూడా అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ మాట్లాడుతూ ముఖ్యంగా ఈనాటి జర్నలిస్టులు రిపోర్టర్లు మీడియాలో పనిచేస్తున్న వారు తిట్టడం, ఇది జర్నలిజం కాదు. సెల్ఫోన్ ఉన్న ప్రతి ఒక్కడు జర్నలిస్టు కాదు. మాజీ సుప్రీంకోర్టు న్యాయధిపతి తన అనుభవాన్ని పంచుకున్నారు.. నేను విజయవాడలో జర్నలిస్టుగా పనిచేశాను. ఈనాడు దినపత్రికలో విజయవాడ టౌన్ కి రిపోర్టింగ్ చేశాను అప్పట్లో ఆ వాల్యూ బాగుండేది ఇప్పుడు జర్నలిస్టులు చాలా పెద్ద ఎత్తున ఉన్నారు అప్పట్లో ఏడుగురే జర్నలిస్టులు ఉండేది. అనేక సంఘాలు ఉన్నాయి జర్నలిస్టులలో జర్నలిస్టులు అందరూ ఒక్కటిగా ఉండి ముందడుగు వేస్తే ప్రజల సమస్యలను తీర్చిన వాళ్ళు అవుతారు. ఇంత పెద్ద ఎత్తున ఈ ప్రోగ్రాం చేయడం అది విజయవాడలో చేయడం రంగనాయకుల కమిట్మెంట్ మాకు అర్థమైతుంది. మీరు చేస్తున్నటువంటి జర్నలిజంలో ఇంకా మీరందరూ ముందుకు వెళ్లాలని ఈ అవార్డు మీకు ఇవ్వడం జరుగుతుంది జర్నలిస్టులకు జీతం ఉండవు అరకురా జీవితాలతో జర్నలిస్టులు బ్రతుకులు ఏడుస్తున్నారు ఎటువంటి జర్నలిస్టులు అందరికీ ప్రమాద భీమా 20 లక్షల వరకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఇవ్వడం శుభ సూచకం అన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగనాయకులు మాట్లాడుతూ.. అతికొద్ది సమయంలో రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం మంచి జర్నలిస్టులతో ముందుకు వెళుతుంది. ప్రతి పేద జర్నలిస్టులను ఆదుకోవాలని సంకల్పంతో ముందుకు వెళ్తుంది తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం. కంచర్ల అచ్యుతరావు ప్రోత్సాహంతో ప్రతి జర్నలిస్టు ప్రతి పేద జర్నలిస్టుకు నెలకు ?2,000 ఇవ్వాలి అని మాట్లాడాము. ఈ ప్రోగ్రాం కి సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ రావడం మనకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టే జర్నలిజంని జర్నలిజంగా చూసే రోజులు ఎప్పుడో వెళ్లినయ్ ప్రతిదీ కమర్షియల్ కోణంలోనే జర్నలిజం నడుస్తుంది అది వెళ్లి పేద బ్రతుకుల తీర్చిదిద్దడంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ముందుంటుంది అని తెలియజేస్తున్న. ఇక్కడికి వచ్చిన 100 మంది ఉత్తమ జర్నలిస్టులందరికీ ఉగాది పురస్కారాలు అందజేయడం అనాదికాలంలోనే తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రతి ఒక్కరికి రీచ్ అవ్వడం మనందరికీ శు భసూచకం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుతరావు, బాబా మరియు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వందమంది ఉత్తమ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు....నాకు దక్కిన అరుదైన గౌరవంగా నేను భావిస్తున్నాను. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చేతుల మీదుగా ఎడిటోరియల్ విభాగంలో జయభేరి తరఫునుంచి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా అందుకోవడం మరపురాని అదృష్టంగా భావిస్తున్న... ఇకముందు మరింత బాధ్యతతో నేను రాసే ప్రతి అక్షరం సమాజాన్ని మేలు మేల్కొలిపేలా రాస్తాను. సామాజిక రాజకీయ సమగ్ర విశ్లేషణను మీకు అందిస్తుంటాను.... జయభేరి న్యూస్ పేపర్ చైర్మన్ అండ్ ఎండి మోతె రఘు తిరుపతి రెడ్డి గారికి నా అభినందనలు...

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

## బిల్లుల అంశంపై 'సుప్రీం' కీలక తీర్పు

### (విశ్లేషణ)

తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను ఎలాంటి కారణం లేకుండా మూడేళ్లపాటు తమిళనాడు గవర్నర్ తన వద్దనే అట్టే పెట్టుకోవడంపై ఇటీవల సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించిన సంగతి తెలిసిందే. గవర్నర్‌కు తన రాజ్యాంగ పరిధి, బాధ్యతలు ఎంతవరకో గుర్తు చేసింది. ఈసారి గవర్నర్లు రాష్ట్రపతి పరిశీలన కోసం పంపే బిల్లులపై సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ముఖ్యంగా గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గడువు నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి 2020 నుంచి పెండింగ్‌లో ఉంచారు.ఈ బిల్లుల్లో యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ల నియామకం, ఖైదీల ముందస్తు విడుదల, పబ్లిక్ సర్వెంట్స్‌పై ప్రాసిక్యూషన్ వంటి కీలకమైన బిల్లులున్నాయి. వీటిని మూడేళ్లుగా తొక్కిపెట్టి 2023లో రాష్ట్రపతి పరిశీలనకు పంపడం వివాదాస్పదమైంది.ఇలా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఇటీవలనే సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహామేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంచాలనుకుంటే దానికి గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని స్పష్టం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఒకవేళ మంత్రి మండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని ఆపాలనుకుంటే మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపించాలని సూచించింది. తమిళనాడు గవర్నర్ రవి చట్టవిరుద్ధంగా వ్యవహరించడం వల్ల సుప్రీం కోర్టు తన అసాధారణ అధికారాలు (ఆర్టికల్ 142) ఉపయోగించి, ఈ బిల్లులను శాసనసభ మళ్లీ పంపిన తేదీ నాటికి గవర్నర్ అంగీకరించినట్టు డీమ్డ్ అసెంట్‌గా ప్రకటించింది.గవర్నర్ ఈ గడువును పాటించని పక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రిమండలి సలహా సూచనల మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలియజేసింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. ఇదే విధంగా ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి పరిశీలనకోసం గవర్నర్లు పంపే బిల్లులను మూడు నెలలకు మించి ఉంచకూడదని జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ జాప్యం జరిగితే దానికి కారణాలను రాష్ట్రాలకు రాష్ట్రపతి భవన్ వివరించాల్సి ఉంటుందని తెలియజేసింది. ఒకవేళ నిర్ణీత సమయంలోనూ రాష్ట్రపతి నుంచి సరైన స్పందన లేకుంటే మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచించింది.మాండమస్ రిట్ అంటే ఒక కోర్టు నుండి ప్రభుత్వ అధికారి లేదా సంస్థకు జారీ చేసే ఆజ్ఞాపన. దానిద్వారా ఆ అధికారి లేదా సంస్థ తన చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించాలని కోర్టు ద్వారా ఆదేశించడం. గవర్నర్లు రాష్ట్రపతి బిల్లులను అనవసరంగా ఆలస్యం చేయడం వల్ల రాష్ట్రాల శాసనసభల హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఎన్నికైన శాసనసభలు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబిస్తాయి. గవర్నర్ లేదా రాష్ట్రపతి అనవసర జోక్యం దీన్ని దెబ్బతీస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 201లో నిర్దేశిత గడువు లేని లోటును సరిచేస్తూ సర్కారియా కమిషన్ (1983), పుంఛి కమిషన్ (2007) సిఫార్సులను ఆధారంగా చేసుకుని సుప్రీం కోర్టు మూడు నెలల గడువు విధించడం గమనార్హం. ఒకవేళ బిల్లు గాని రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీం కోర్టును సంప్రదించడానికి రాష్ట్రపతికి అవకాశం ఉందని సూచించింది. రాష్ట్రపతి వద్ద రాష్ట్రాల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోవడం, తీవ్ర జాప్యం జరగడంతో సంబంధిత రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. రాష్ట్రాలు కూడా తాము శాసనసభల్లో బిల్లులను ప్రవేశపెట్టేముందు రాజ్యాంగపరమైన ప్రయోజనాలకు సంబంధించిన ఆయా అంశాలపై రాష్ట్రపతి ఆమోదం ఎంత అవసరమో కేంద్ర ప్రభుత్వంతో చర్చించడం అవసరమని సుప్రీం కోర్టు ధర్మాసనం సిఫార్సు చేసింది. అదే విధంగా రాష్ట్రాలు పంపిన బిల్లుల విషయంలో వేగంగా రాష్ట్రపతి నుంచి ఆమోదం పొందేలా కేంద్రం కూడా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి ఆచరణాత్మక సమన్వయం వల్ల కేంద్రంరాష్ట్రాల మధ్య ప్రారంభంలో ఘర్షణ తలెత్తకుండా భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా సానుకూల పరిస్థితి ఏర్పడుతుందని సూచించింది. ఫలితంగా ప్రజాసంక్షేమం సిద్ధిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. రాష్ట్రపతి వద్ద తమ బిల్లులు ఆమోదంపొందకుండా విపరీతంగా ఆలస్యమవుతున్నాయని వాదిస్తూ కేరళ తదితర రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం పరిపాటిగా వస్తోంది. తాము పంపిన నాలుగు బిల్లులు రాష్ట్రపతి వద్దనే ఉండిపోయాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఇటీవల రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులపై తీసుకునే నిర్ణయాల్లో ఎక్కువ పారదర్శకత, జవాబుదారీతనం తెస్తుందన్న దృఢవిశ్వాసం కలుగుతోంది. ఈ తీర్పుతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది.

# గవర్నర్ సంతకం లేకుండానే చట్టం.. దేశంలోనే తొలిసారి..

గవర్నర్, రాష్ట్రపతి సంతకం చేస్తేనే చట్టం.. మన దేశంలో అమలు అవుతున్న రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ, పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులు చట్టాలు అవ్వాలంటే సంబంధిత గవర్నర్ లేదా రాష్ట్రపతి సంతకం చేయాల్సిందే..కానీ, సుప్రీంకోర్టు తీర్పుతో దేశంలోనే తొలిసారిగా గవర్నర్ సంతకం లేకుండానే తమిళనాడు ప్రభుత్వం పది చట్టాలకు ఆమోదముద్ర వేసింది. తమిళనాడు గవర్నర్, స్టాలిన్ ప్రభుత్వం మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదంపై సుప్రీంకోర్టు విడుదల చేసిన సంచలన తీర్పు ఫలితంగా గవర్నర్ సంతకం లేకుండానే ఆ రాష్ట్ర ప్రభుత్వం పది చట్టాలను చేసిన శనివారం గెజిట్ విడుదల చేసింది. దేశంలోనే తొలిసారిగా చెబుతున్న ఈ అంశంపై హాట్ డిబేట్ జరుగుతోంది.తమిళనాడు ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకున్న గవర్నర్ ఆర్‌ఎన్ రవికి షాకిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలసిందే. సుదీర్ఘకాలంగా పది బిల్లులను పెండింగులో పెట్టడంపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్ వ్యవస్థ నిమిత్తమాత్రమేనని పేర్కొంటూ గవర్నర్ సంతకం లేకపోయినా చట్టాలు చేయొచ్చని తీర్పు చెప్పింది. గవర్నర్ రవి పెండింగులో పెట్టిన బిల్లులు 2023 నవంబరు 18 నుంచే చట్టం కింద పరిగణిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ సంతకం చేయని బిల్లులు చట్టాలుగా పేర్కొంటూ గెజిట్ విడుదల చేసింది. సుప్రీంతీర్పు కాపీ వెబ్ సైటులో అప్ లోడ్ అయిన వెంటనే తమిళనాడు ప్రభుత్వం గెజిట్ వెలువరించడం విశేషంగా చెబుతున్నారు. ఈ చట్టం ప్రకారం తమిళనాడులోని యూనివర్సిటీలు అన్నింటికి ఇకపై ముఖ్యమంత్రి చాన్సలర్ గా వ్యవహరిస్తారు. ప్రస్తుతం మన దేశంలో యూనివర్సిటీలకు చాన్సలర్లుగా గవర్నర్లు వ్యవహరిస్తున్నారు. అయితే వైస్ చాన్సలర్లు, ఇతర కీలక పోస్టుల నియామకాల్లో ప్రభుత్వానికి సహకరించకుండా కొంతమంది కొర్రీలు వేస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ పాలక మండళ్లలో గవర్నర్ పాత్ర లేకుండా చేయాలని భావిస్తున్నాయి. ఇదే విధంగా తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ను తప్పించాలని చూసింది. అయితే ఈ బిల్లుకు గవర్నర్ మొకాలడ్డటంతో సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సివచ్చింది. విచారణ అనంతరం సుప్రీం సంచలన తీర్పు ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వ పంతం నెగ్గినట్లైంది.




తమిళనాడు గవర్నర్ గా 2021లో బాధ్యతలు స్వీకరించిన రవి తొలి నుంచి ప్రభుత్వంతో ఘర్షణాత్మకంగానే వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2023లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను శాసనసభ ఆమోదించి గవర్నర్ సంతకం కోసం పంపింది. అయితే మూడేళ్లుగా సంతకాలు చేయకుండా గవర్నర్ సతాయించడంతో కోర్టును ఆశ్రయించింది స్టాలిన్ ప్రభుత్వం. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. శాసనసభ ఆమోదించిన బిల్లలును గవర్నర్ తన వద్దే అట్టిపెట్టుకోవడం చట్ట విరుద్ధమైన చర్యగా భావించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై అభ్యంతరం ఉంటే ఆ విషయాన్ని స్పష్టం చేస్తూ గవర్నర్ వెనక్కి పంపాలని, లేదంటే నెల రోజుల్లో ఆమోదించాల్సివుంటుందని పేర్కొంది. కానీ, ఏ విషయం తెలియపరచకుండా మూడేళ్లుగా గవర్నర్ పది బిల్లులను పెండింగ్ పెట్టడాన్ని సుప్రీంకోర్టు ఆక్షేపించింది. ఈ మేరకు గవర్నర్ కు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది.

# బీహార్ పర్యటనకు ప్రధాని మోదీ..
# నితీష్‌కుమార్‌ను మళ్లీ సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తారా..?



బీహార్‌లో ఏప్రిల్ 24న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. సీఎం అభ్యర్థిగా నితీష్ కుమార్ పేరు ప్రకటిస్తారా? లేక సస్పెన్స్ కొనసాగిస్తారా? నితీష్ రాజకీయ జీవితం ముగిసిందని విపక్షాలు విమర్శలు చేస్తున్న సమయంలో మోదీ ఏం చెబుతారన్న విషయంపై అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఇప్పటికే బీహార్‌లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఏప్రిల్ 24న బీహార్‌కు వస్తున్నారు. మధుబనిలోని భౌదాగరి వద్ద ఉన్న విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌కు ఆయన శంకుస్థాపన చేస్తారు. దీంతో పాటు, అనేక ముఖ్య పథకాలను ప్రకటించనున్నారు. దాదాపు 2 నెలల్లో ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటించడం ఇది రెండవసారి. బీహార్‌లో మరోసారి ఎన్డీఏ కూటమి గెలుపే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. అయితే తమిళనాడులో పళనిస్వామి నేతృత్వం లోనే ఎన్నికల్లో పోటీ చేస్తామన్న బీజేపీ నాయకత్వం బీహార్ విషయంలో ఎలాంటి ప్రకటన చేస్తుందన్న విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. జేడీయూ నేత నితీష్ కుమార్‌ను మళ్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తారా? లేక ఎన్నికల తరువాతే సీఎంని నిర్ణయిస్తామని అంటారా? ఈ విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు. ఏప్రిల్ 24న ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు సన్నాహాలు ప్రారంభించాయి. రాహుల్ డైరెక్షన్‌ను బీహార్ కాంగ్రెస్ కూడా పోరుబాట పట్టింది. నిరుద్యోగులకు న్యాయం పేరుతో భారీ ఆందోళనలు చేపట్టింది. దీంతో విపక్షాలకు మోదీ ఎలా కౌంటర్ ఇస్తారన్న విషయంపై ఆసక్తి నెలకొంది. అయితే మోదీ బీహార్ పర్యటనలో సీఎం అభ్యర్థిపై క్లారిటీ వస్తుందని ప్రచారం జరుగుతోంది. మోదీ పర్యటనపై ఏర్పాట్ల కోసం ఎన్డీఏ కూటమి నేతల కీలక సమావేశం పాట్నాలో జరిగింది. నితీష్ నేతృత్వంలోనే ఎన్డీఏ కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించారు బీహార్ డిప్యూటీ సీఎం, బీజేపీ నేత సామ్రాట్ చౌదరి. వికసిత్ బీహార్ ఎన్డీఏ తోనే సాధ్యమన్నారు. యువతకు ఉద్యోగాల విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. నితీష్‌కుమార్ ఐదేళ్లలో 50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారు. నితీష్ పాలనలో నిరుద్యోగులకు న్యాయం జరుగుతోంది. ఎన్డీఏ పాలనలో బీహార్ దూసుకెళ్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించామని సామ్రాట్ చౌదరి తెలిపారు. 2030లో వికసిత్ బీహార్ లక్ష్యంగా ఎన్డీఏనే గెలిపించాలని ఆయన అన్నారు. బీహార్ ఎన్డీఏ కూటమి సమావేశానికి బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ కీలక నేతలు హాజరయ్యారు. మధుబనిలో మోదీ మీటింగ్‌ను సక్సెస్ చేస్తామన్నారు ఎంపీ శాంభవి చౌదరి. ప్రధాని తొలిసారి బీహార్‌కు రావడం లేదు. బీహార్‌కు ఆయన చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కూడా వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో భాగల్పూరు వచ్చారు. ఇప్పుడు మధుబని వస్తున్నారు. ఆయన సభను సక్సెస్ చేయడానికి ఎన్డీఏ పార్టీల సమావేశం జరిగిందని ఎంపీ శాంభవి చౌదరి స్పష్టం చేశారు. మధబనిలో జరిగే కార్యక్రమంలో దాదాపు ఐదు లక్షల మంది పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ పేర్కొన్నారు. మధుబని మాత్రమే కాకుండా, సుపాల్, సీతామర్హి, సహర్సా, మాధేపురా, సమస్తిపూర్, శివర్, దర్భంగా, అరారియా మరియు ముజఫర్‌పూర్ నుండి కార్యకర్తలు, నాయకులు హాజరవుతారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ 10 జిల్లాల పంచాయతీ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఏప్రిల్ 24న ప్రధాని మోదీ మధుబని పర్యటనకు ముందు, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా బీహార్ కు వస్తున్నారు. మధుబనిలో జరగనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయన సమీక్షిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు పాట్నాలోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి ఎన్డీఏ బీహార్ అధ్యక్షులతో పాటు 10 జిల్లాలకు చెందిన ఎన్డీఏ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహిస్తారు. ఈ సమయంలో, కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి లల్లన్ సింగ్ కూడా ఆయనతో సమావేశంలో పాల్గొనవచ్చు. ఎన్నికల ఏర్పాట్లపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. సమావేశం తర్వాత, శివరాజ్ సింగ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మధుబని సీనియర్ అధికారులతో మాట్లాడతారు. ప్రధానమంత్రి కార్యక్రమం కోసం మధుబనిలో ఎలాంటి అధికార సన్నాహాలు జరిగాయో ఆయన సమీక్షిస్తారు. మొత్తానికి బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు గ్రౌండ్‌ను ప్రిపేర్ చేస్తున్నాయి.

# భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై కేంద్ర మంత్రి
# రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు!

ఏపీ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ త్వరలో టేకాఫ్ తీసుకోనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతర పర్యవేక్షణలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయి. అసలు భోగాపురం ఎయిర్ పోర్ట్ ఓవరాల్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌పై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. జెట్ స్పీడ్ తో పనులు సాగుతూ మరికొద్ది నెలల్లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తూ భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. మరో పదిహేను నెలల్లో ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలను రన్ వే దూసుకుపోయేలా రాష్ట్ర ప్రభుత్వం పనులను పరుగులు పెట్టిస్తోంది. కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తరచు భోగాపురం వచ్చి ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్నారు. నిర్మాణానికి అటు కేంద్రం నుంచి రావాల్సిన సహకారాన్ని పూర్తి స్థాయిలో అందిస్తున్నారు. ఇక సమీప గ్రామాలకు చెందిన రైతులు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిశారు. తమ గ్రామాలకు అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. వాళ్లకు ఇబ్బంది లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు కేంద్ర మంత్రి. పనుల్లో వేగం పెరిగిందని, అన్ని వసతులతో కూడా ఎయిరంర్ పోర్టు అనుకున్న సమయానికంటే ముందుగానే అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని భారీ యంత్రాలతో వందలాది లారీలు, వేలాది మంది కార్మికులతో నిర్మాణం సాగుతుంది. ఇప్పటివరకు సుమారు 71 శాతం పనులు పూర్తి చేసింది నిర్మాణ సంస్థ..

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ టెండర్ దక్కించుకున్న జీఎంఆర్ సంస్థ పనులు దూకుడుగా చేస్తోంది. ఇప్పటివరకు ఎయిర్‌పోర్టులో నూటికి నూరు శాతం ఎర్త్ పనులు పూర్తి కాగా, కీలకమైన రన్ వే పనులు 97 శాతం, ఎయిర్ ట్రాఫిక్ సెంటర్ పనులు 72 శాతం, టెర్మినల్ పనులు 60 శాతం, ట్యాక్సీ వే 92 శాతం, పిటూబి 55 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం పనులు అయ్యాయి. అంతే కాకుండా ఎయిర్ పోర్ట్ కు కావాల్సిన గ్రీనరీ తో పాటు ఇతర సుందరీకరణ పనుల పై కూడా దృష్టి సారించింది నిర్మాణ రంగ సంస్థ. ఎయిర్ పోర్ట్‌కు తాత్కాలికంగా కావలసిన 2500 కెవి విద్యుత్ ఏర్పాట్లు కూడా చేశారు విద్యుత్ శాఖ అధికారులు. ప్రస్తుతానికి ఎయిర్ పోర్ట్



పనులకు కావాల్సిన 1.7 మెట్రిక్ లీటర్ల నీటిని తాత్కాలికంగా అందిస్తున్నారు జిల్లా అధికారులు. భవిష్యత్తులో భోగాపురం ఎయిర్ పోర్ట్ కు సుమారు 5 మెట్రిక్ లీటర్ల నీరు అవసరం ఉన్న నేపథ్యంలో అందుకోసం కూడా దృష్టి పెట్టింది ప్రభుత్వం. ఎయిర్ పోర్ట్ కు శాశ్వత ప్రాతిపదికన కావాల్సిన నీటిని తారక రామ తీర్థ సాగర్ ప్రాజెక్ట్ నుండి ఇవ్వాల్సి ఉంది. అయితే సుదీర్ఘకాలం పాటు తారక రామ తీర్థ సాగర్ పనులు పెండింగ్ లో ఉండటంతో ఇప్పుడు ఆ పనులను కూడా యుద్ధప్రాతిపదికన ప్రారంభించి ఎయిర్ పోర్ట్ నిర్మాణంలోపే పనులు పూర్తి చేసి ఎయిర్ పోర్ట్ కు నీటిని అందించేలా చర్యలు చేపడుతున్నారు. అందుకోసం రూ. 800 కోట్లు నిధులు విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. పనుల్లో ఇదే జోరు కొనసాగితే నిర్ణీత సమయం లోపు అంటే మరో 15 నెలలో భోగాపురం ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. భోగాపురం ఎయిర్ పోర్ట్ ఇటు విశాఖకు, అటు శ్రీకా కుళం జిల్లాకు మధ్యలో ఉండటంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి మణిహారంగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికుల సౌకర్యంతోపాటు కార్గో కూడా అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి ఏటా 4,400 టన్నుల సరుకు, సగటున 28 లక్షల మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. వాస్తవంగా విశాఖ నుంచి ఇంకా ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉంది.

అయితే ప్రస్తుత ఎయిర్ పోర్టు భారత నావికాదళానికి సం బంధించినది కావడంతో విమాన రాకపోకలపై అనేక ఆంక్షలు ఉన్నాయి. అయితే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయితే ఎలాంటి ఆంక్షలు అందక పోవడంతో పాటు 24 గంటలు విమాన సర్వీసులు అందనున్నాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలతోపాటు కార్గో సేవలు కూడా గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. తొలి విడతగా 60 లక్షల ప్రయాణికుల సామర్థ్యం తో పాటు కార్గో రాకపోకలు కూడా పెరగనున్నాయి.. అంతేకాకుండా అంతర్జాతీయ విమానాశ్రయం కావటంతో ఇక్కడ నుండి ఇతర దేశాలకు సైతం రాకపోకలు జరగనున్నాయి.

# భారతీయులే లక్ష్యంగా ట్రంప్ మరో బాంబు

## గ్రీన్‌కార్డుదారులైనా, హెచ్-1బీ వీసాదారులైనా అనుక్షణం ఐడీ వెంట ఉంచుకోవాల్సిందే మర్చిపోతే జరిమానాలు, కఠినచర్యలు అమల్లోకి వచ్చేసిన కొత్త రూల్స్




అమెరికాలోని మనోళ్లపై తెంపరి ట్రంప్ మరో బాంబు పేల్చారు. గ్రీన్‌కార్డు, హెచ్1బీ వీసాలపై అక్కడ చట్టబద్ధంగా నివసిస్తున్న భారతీయులే లక్ష్యంగా మరో వేధింపుల పర్వానికి తెరతీశారు. వాళ్లు నిరంతరం తమ ఐడీ కార్డును విధిగా వెంట ఉంచుకోవాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు కఠిన నిబంధనను శుక్రవారం (ఏప్రిల్ 11) నుంచే అమల్లోకి తెచ్చింది. లేదంటే జరిమానాలతో పాటు కఠినచర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇంకా ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోని అక్రమ వలసదారులను గుర్తించడంలో ప్రభుత్వానికి దోహదపడుతుందంటూ అక్కడి న్యాయస్థానం కూడా ఈ కఠిన నిబంధనకు పచ్చజెండా ఊపింది. అమెరికా పౌరసత్వంలేని 18 ఏళ్లు నిండిన వారంతా తమ చట్టబద్ధ నివాసానికి సంబంధించిన ఐడీ కార్డును 24 గంటలూ వెంట ఉంచుకోవాల్సిందేనని కొత్త నిబంధన సూచిస్తోంది.

విదేశీయుల నమోదు చట్టం (1940)లోని ఈ విదేశీయుల నమోదు ఆవశ్యకత (ఏఆర్ఆర్) నిబంధనలు గతంలో ఉన్నవే. కానీ వాటిని ఏనాడూ అమలుచేయలేదు. కోర్టు అనుమతితో కోట్ల మంది అక్రమవలసదారులే లక్ష్యంగా ఈ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ట్రంప్ సర్కారు నిర్ణయించింది. హోంల్యాండ్ సెక్యూరిటీ మంత్రి క్రిస్టీ నోయెమ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఈ మేరకు వెల్లడించారు. అమెరికాలో ప్రస్తుతం దాదాపు 54 లక్షల మంది భారతీయులున్నారు. 2022 గణాంకాల ప్రకారం 2.,2 లక్షల మంది భారతీయులు అక్కడ అక్రమంగా నివసిస్తున్నారు. అయితే మొత్తం అక్రమ వలసదారుల్లో వీరు కేవలం 2 శాతమేనని సమాచారం.

### ఏమిటీ నిబంధనలు ?

అక్రమంగా వలస వచ్చిన విదేశీయులు, చాన్నాళ్లుగా అమెరికాలో అక్రమంగా ఉంటూ ఇప్పటిదాకా వివరాలు నమోదు చేసుకోని వలసదారులను గుర్తించి దేశం నుంచి బహిష్కరించడమే లక్ష్యంగా ఈ కఠిన నిబంధనలను తెచ్చారు. వాటి ప్రకారం అమెరికాకు వచ్చి 30 రోజులకు మించి ఉండాలనుకునే వాళ్లు తమ వీసా, ఐడీ కార్డులను కచ్చితంగా అనుక్షణం వెంట ఉంచుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో అధికారులు సోదాలు, తనిఖీల వేళ ప్రశ్నిస్తే వెంటనే వాటిని చూపించాలి. లేదంటే జరిమానాలు, ఇతర కఠిన చర్యలను ఎదుర్కోక తప్పదు. దీని ప్రకారం అమెరికా పౌరసత్వం లేని 18 ఏళ్లు నిండిన వాళ్లంతా ఐడీ కార్డును వెంటే ఉంచుకోవాలి. అమెరికా పౌరులు కాని 14 ఏళ్లు నిండిన టీనేజర్ వివరాలను విధిగా నమోదు చేయించుకోవాలి. 14వ పుట్టినరోజుకు ముందు నమోదు చేసినా మళ్లీ కొత్తగా నమోదు చేసుకుని మరోసారి వేలిముద్రల వంటివి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు టీనేజర్ 325ఆర్ దరఖాస్తు సమర్పించాలి. వారి తల్లిదండ్రులు సైతం 30 రోజుల్లోపు కచ్చితంగా నమోదు చేయించుకోవాలి.

### అయినా ఉండనివ్వరు

మరోసారి నమోదు చేసుకున్నా వారిని అమెరికాలో ఉండనిచ్చే ప్రసక్తే లేదని ట్రంప్ సర్కారు స్పష్టం చేసింది. అక్రమవలసదారుల వాస్తవిక సంఖ్యను తేల్చడం, వారిని కనిపెట్టి వెళ్లగొట్టడమే రీ రిజిస్ట్రేషన్ లక్ష్యమని హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారులు చెప్పారు. తాజాగా నమోదు సమయంలో కొత్త అడ్రస్, వ్యక్తిగత, కుటుంబ వివరాలు తెలపాల్సి ఉంటుంది. వాటిని కావాలని మార్చి రాస్తే స్వదేశానికి బదులు జైలుకు పంపవచ్చని కూడా తెలుస్తోంది. కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాక కూడా పేర్లను నమోదు చేయనివారు సోదాలు, తనిఖీల్లో దొరికితే భారీ జరిమానా, ఆర్నెల్ల దాకా జైలుశిక్ష వేస్తారు.

### అడ్రస్ అప్‌డేట్ చేయకుంటే 5 వేల డాలర్ల జరిమానా

గ్రీన్‌కార్డు, వీసాదారులు మరో చోటుకు మారితే కొత్త చిరునామాను ప్రభుత్వానికి కచ్చితంగా తెలియజేయాలి. 10 రోజుల్లోపు తెలపని పక్షంలో 5,000 డాలర్ల జరిమానా విధిస్తారు. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాక గ్రీన్‌కార్డు, హెచ్%-%1బీ వీసాదారులు తమ సమాచారాన్ని మరోసారి నమోదు చేయించుకోవాల్సిన పనిలేదు. కాకపోతే గ్రీన్‌కార్డ్, హెచ్1బీ ఐడీ కార్డును మాత్రం ఎప్పుడూ విధిగా వెంట ఉంచుకోవాల్సిందే.

## రాగల మూడు రోజులు ఎపిలో వానలు



అమరావతి : ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాలలో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం మధ్య ప్రాంతాలు, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయంటే ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ని- యానాంలలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 - 50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ లలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30 -40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాగల రెండు రోజుల్లో వేడి, తేమతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. తరువాత మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలో గణనీయమైన మార్పులేదు. తర్వాతి మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పముగా తగ్గే అవకాశముంది.

## అనకాపల్లి అగ్ని ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి





తాడేపల్లి,: అనకాపల్లి జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామ శివారులో బాణా సంచా తయారీ కేంద్రంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది మరణించారు. ఈ విషాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్గ్భాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మరణించడం, మరికొందరు తీవ్రంగా గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడ్డ వారి కుటుంబాలకు తోడుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులను ఆదేశించారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలు తిరిగి కోలుకునేలా అన్నిరకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు.

## దేశ చరిత్రలో ఘోర అధ్యాయం: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: జలియన్‌వాలా బాగ్ హత్యాకాండ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో అత్యంత ఘోరమైన అధ్యాయం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 13 తో జలియన్‌వాలా బాగ్ ఘటనకు 105 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తదితరులు జలియన్‌వాలా బాగ్ అమరులకు నివాళులు అర్పించారు. ఒక ట్వీట్‌లో ప్రధాని మోదీ జలియన్‌వాలా బాగ్ ఘటనలో వీరుల త్యాగం మనలో దేశభక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 13న 'జలియన్‌వాలా బాగ్ దివస్' జరుపుకుంటారు. 1919లో జరిగిన ఈ ఘటన బ్రిటిష్ వలస పాలనలో భారతీయుల విషయంలో జరిగిన అత్యంత క్రూరమైన దాడులలో ఒకటిగా చరిత్రలో నిలిచింది. నాడు పంజాబ్‌లోని అమృత్‌సర్ లోని జలియన్‌వాలా బాగ్ గార్డెన్‌లో బ్రిటిష్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఆదేశాల మేరకు నిరాయుధ ప్రదర్శనకారులపై సైనికులు తూటాల వర్షం కురిపించారు. ఈ ఘటనలో వెయ్యిమందికిపైగా జనం ?ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ హత్యాకాండ తర్వాత మహాత్మా గాంధీ నాయకత్వంలో అహింసా ఉద్యమం బలపడింది. జలియన్‌వాలా బాగ్ ఘటన బ్రిటిష్ వలస పాలకుల క్రూరత్వాన్ని తెలియజేస్తుంది.

## రూ. 661 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్‌కు చెందిన ఈ ఆస్తులలో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్, ముంబైలోని పలు ప్రాంగణాలు, లక్నోలోని ఒక భవనం ఉన్నాయి. ఏజెఎల్, యంగ్ ఇండియన్‌పై మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఈ చర్యలకు ఉపక్రమించింది. ఏజెఎల్ నేషనల్ హెరాల్డ్ న్యూస్ ప్లాట్‌ఫారం (వార్తాపత్రిక, వెబ్ పోర్టల్)నకు ప్రచురణకర్తగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ యంగ్ ఇండియన్‌లో 38 శాతం వాటాలతో అధిక వాటాదారులుగా ఉన్నారు. ఈడీ తన దర్యాప్తులో.. ఉద్దేశపూర్వకంగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ప్రయోజనం చేకూర్చేదిగా పనిచేసిందని ఈడీ ఆరోపించింది. సంస్థ విలువను గణనీయంగా తక్కువగా అంచనా వేసి , రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను ఏజెఎల్ సేకరించిందని ఈడీ గుర్తించింది. రూ. 18 కోట్ల వరకు బోగస్ దానాలు, రూ. 38 కోట్ల వరకు బోగస్ అడ్వాన్స్ అద్దె, రూ. 29 కోట్ల వరకు బోగస్ ప్రకటనల రూపంలో అక్రమంగా రాబడిని సంపాదించుకునేందుకు యంగ్ ఇండియన్ ప్రయత్నించిందని ఈడీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఏజెఎల్ కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఏజేఎల్‌కు నోటీసులు జారీ చేసింది.

## తెలుగు'వాడి'పోనుందా!



మార్కులు, ర్యాంకులు, విద్యా వ్యాపారాల్లో ఆదాయాలు, లాభాలు మొదలైన వాటికన్నా మానవీయ శాస్త్రాలు ఎక్కువెలా అవుతాయి ఈ మార్కెట్ చదువుల మాయలో! మాతృభాషలు, సాంస్కృతిక వారసత్వాలు అన్నీ విలవిల్లాడాల్సిందే ఆ మోహంలో! ఎంత తడి ఆరిపోతేనేం! పొడిపొడిగా మార్కులు రాలిపడితేచాలు. వాటితో ర్యాంకులు ప్రకటనల బోర్డులపై మెరుస్తాయి. మైమరపిస్తాయి. గత కొన్ని దశాబ్దాలుగా ఇంటర్ విద్యలో ప్రయివేటు మార్కెట్ భూమ్ వైపరీత్యాలను చూస్తూనే మౌనంగా ఉన్నాము. 'చైనా' విజృంభణలో తెలుగు'వాడి' పోయిందీ, సోయితప్పికొట్టుకుపోయిందీ, పోతున్నదీ కూడా మనందరికీ తెలుసు. ఆ వేగంలోపడి, వలలో పడి ఎన్ని పోగొట్టుకున్నాం? ఎన్ని జీవితాల్ని తాకట్టు పెట్టుకున్నాం, ఆస్తుల్ని పోగొట్టు కున్నాం, ఆఖరికి మన పిల్లల్నీ పోగొట్టుకోలేదూ! దూరాలకు పోగొట్టుకుని దుఃఖాలకు బలిపెట్టు కోలేదూ! అయినా ఏదో ఒక ప్రవాహానికి కొట్టుకుపోవటం తప్ప, నిలబెట్టుకోవటంలో తెలుగువాడి వాడి పెద్దగా కనపడదు. ఇప్పుడదే ప్రభుత్వ బుర్రలోకి ప్రవేశించి తొలుస్తున్నట్టు తెలుస్తోంది. మాతృ భాషలను ప్రోత్సహించాలని, కాపాడుకోవాలనీ సభల్లో గంభీరోపన్యాసాలు దంచే ప్రభుత్వ పెద్దలు అందుకు భిన్న ఆలోచనలు చేయటం నేటి విపరీతం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా తెలుగుకు బదులుగా సంస్కృతాన్ని తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. అన్ని కళాశాలల ప్రధానాచార్యులకు లేఖలు రాసి వివరాలు సమర్పించమని విద్యాశాఖ సంచాలకులు కోరారు. ప్రయివేటు కార్పొరేటు కళాశాలలతో పోటీ పడేందుకు తెలుగును కనుమరుగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వీటి ద్వారా అర్థమవుతున్నది. ఒకవైపున జాతీయ విద్యా విధానం పేర దక్షిణాదిపై హిందీ భాషను రుద్దే ప్రయత్నం కేంద్రం చేస్తుంటే, ఇపుడు మన చేతులతో మనమే తెలుగు భాషను యువతరానికి దూరం చేసే పనికి పూనుకోవటం అత్యంత బాధాకరం. ఇప్పటికే రాష్ట్రంలోని కార్పొరేట్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలవుతున్నది. ప్రయివేటు కళాశాలల్లో చదివే పిల్లలందరూ ద్వితీయ భాషగా సంస్కృతాన్నే పరీక్షల్లో రాస్తున్నారు. ఎందుకంటే చదువుతున్నారని అనకూడదు. దానికి ఒకే ఒక్క కారణం మార్కులు అత్యధికంగా రావటం. ఇదేమీ భాషపైన ప్రేమతో, అభిమానంతో నేర్చుకోవాలన్న జిజ్ఞాసతో సంస్కృతాన్ని వాళ్లు చదవటం లేదు. కళాశాలలు బోధించడమూ లేదు. సంస్కృతం రాస్తే మార్కులు 100కు 90నుండి 99 వస్తాయి. ఏ భాషలో రాసినా వస్తవి. ఏమి రాసీ రాయకున్నా, చూసీ చూడనట్లుగా మార్కులు పడిపోతాయి. అదే తెలుగు ద్వితీయ భాష అయితే అలా మార్కులు రావటం చాలా కష్టం. రావు కూడా. పోనీ వీళ్లకు సంస్కృత అధ్యాపకులు బోధన చేస్తారా? లేదు మెటీరియల్ అందించి బట్టీ పట్టిస్తారు. అంతే! ఒకటి నుండి పదో తరగతి వరకు తెలుగు చదువుకుని, సంస్కృతం ఒక్క ముక్క తెలియని వారు ఇంటర్‌లోకి రాగానే ఎకాఎకి సంస్కృతం తీసుకుని రాయడమేమిటి? ఇదొక అశాస్త్రీయ పద్ధతి. ఆ తర్వాత కానీ, వాడుకలోకానీ ఏమీ ఉపయోగం లేని భాషను కేవలం మార్కుల కోసం చదవటం, అందుకు ప్రభుత్వమూ పూనుకోవటం అజ్ఞానపు చర్య. మాతృభాషను నేర్చుకోవాలని, అధ్యయనం చేయాలని కోరుకోవటంలో కేవలం అభిమానం మాత్రమే కారణం కాదు. మాతృభాష మన నుంచి దూరమైతే, మన సంస్కృతి సంప్రదాయాల నుంచీ, బంధాలు, అనుబంధాల నుంచీ దూరమవుతాము. ఒక మానవీయ స్పర్శ నుంచీ దూరమవుతాము. మాతృభాష ద్వారానే తార్కిక ఆలోచనలు పెంపొందుతాయి. మానసిక వికాసమూ అభివృద్ధి చెందుతుంది. సృజనాత్మక దృష్టీ పెరుగుతుంది. అందుకనే తెలుగును నేర్చుకోవాలి. బతికించుకోవాలి. మొదటి నుండీ ఆంగ్లమాధ్యమంలో చదువుతూ, తెలుగును నిర్లక్ష్యం చేసి, కళాశాల చదువులోనూ ఏదో మార్కుల కోసం సంస్కృతం చదివి, ఏ భాషనూ పూర్తిగా పట్టుకోలేక రెంటికి చెడ్డ రేవడిలా విద్యార్థులు మారిపోతున్నారు. గత ప్రభుత్వ కాలంలోనూ ఈ రకమైన ఆలోచనను ఒకసారి చేశారు. అప్పుడు విమర్శలు తలెత్తడంతో ఆగిపోయింది. తెలుగు భాషకు ప్రాధాన్యతనిస్తామని ప్రకటించిన ఈ ప్రభుత్వమూ ఈ చర్యలకు పూనుకోవడం సరైనది కాదు. అనేకమంది భాషా సాహిత్యకారులు, సామాజిక సంఘాలు, మేధావులు, తెలుగును ఎత్తేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదేదో హిందీ, సంస్కృత భాషలపై ఉన్న వ్యతిరేకతతో చెబుతున్నది కాదు. మాతృభాషను విడిచి మార్కుల కోసం మరో భాషను నేర్పాలని చేసే ప్రయత్నం శాస్త్రీయమూ కాదు, సమంజసమూ కాదు. ప్రభుత్వం వెంటనే ఇలాంటి మాతృభాషా వ్యతిరేక చర్యలను మానుకోవాలి.

## ఒక్క అడుగుతో పెద్ద మార్పు!



'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు-పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే-'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్‌టైల్ షాపు గ్లాస్ ప్యానెల్‌లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్‌లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్‌నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్‌లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది. అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. 'అభివృద్ధి క్రమం అంతా ప్రకృతి హక్కుల ఉల్లంఘనే' అంటారు పర్యావరణ కార్యకర్త సత్యశ్రీనివాస్. ఆధునిక సాంకేతికత అభివృద్ధి వల్ల పక్షుల మనుగడకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. సెల్‌టవర్ల నుంచి వచ్చే రేడియో తరంగాలు వీటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పక్షుల సంఖ్య తగ్గిపోవడం కేవలం ప్రకృతికి జరిగే నష్టం మాత్రమే కాదు, ఇది మానవాళి మనుగడకు కూడా పెను ముప్పుగా మారుతున్నది. పక్షులు, పర్యావరణం మనకు వారసత్వంగా లభించిన సంపద. ఈ సంపదను కాపాడుకోవడం ద్వారానే భవిష్యత్తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం. 'పక్షులను కాపాడటం అంటే, ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్డో లియోఫోల్డ్ అంటారు. చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయన్నట్లుగా కలెక్టర్, జడ్జి మాదిరిగా, పర్యావరణ పరిరక్షణకు మనం వేసే ఒక్క అడుగే పెద్ద మార్పునకు దారితీస్తుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com